

# కొత్తలు

డా॥ కె.వి. గోవిందరావు

ఆ చిన్న వూరిలో బరువైన రిక్షాబండి కదిలినంత కాలం రాముడి కుటుంబంలో ఎండిన కడుపులు నిండేవి. ఖాళీ బండితో కాళీడ్చుకుంటూ నడిచిన రోజున రాముడి కుటుంబం పస్తు వుండాల్సిందే.

రాముడిని ఒక బాధ విడవకుండా పట్టుకుంది. కడుపు కదలకుండా కాలం గడపడం సాధ్యం కాకపోవచ్చు. భయం, బాధ లేకుండా రెక్కాడినంత కాలం డొక్కాడే మార్గం ఏది? రాముడికి ఆ రాత్రంతా నిద్రలేదు. న్యాయమైన మార్గాలలో కడుపు నింపుకునే దోవల గురించి కోడి కూసే వరకు ఆలోచించి, ఆలోచించి లోకం తోటి ముష్టియుద్ధంలో చిత్తయిపోయి కునుకు తీశాడు.

తెల్లవారి లేచాక చూస్తే, కళ్ళు ఎర్రగా ఘాచాయి. కాళ్ళు తేలిపోతున్నాయి. ఒళ్ళంతా మంటలు, నొప్పులు. కానీ సెలవుచీటీ పంపి ఇంట్లో కూచుని పగటి కలలు కనేందుకు రాముడికి వీలు లేదాయె! ఇంట్లో వినిపించిన శబ్దానికి ఉలిక్కిపడి యదార్థ ప్రపంచంలోకి వచ్చాడు. ఎదుట తీక్షణంగా ప్రశ్నార్థకంగా చూస్తున్నాడు సూర్యుడు! రాముడు పడుకున్న కుక్కి మంచంలోంచి లేచి, చినిగి చీలికలైన తువాలు దులిపి భుజాన వేసుకుని, పెండ్లాం అంటున్న మాటలు బలవంతాన చెవున వేసుకుని చిల్లర డబ్బులందుకుని వూరిల్లు దాటాడు.

✳ ✳ ✳

పన్నెండు గంటల వరకూ తిరిగిన రాముడు ప్రతిఫలంగా వచ్చిన నిరాశను మోసుకుని పై నుంచి వచ్చే చివరి రైలు కోసం ఆశతో స్టేషనుకు

వచ్చాడు.

రైలు వచ్చి ఆగింది. దిగినవాళ్ళలో ఎక్కువ మంది నడిచిపోతున్నారు. జట్లుజట్లుగా ఉన్న వాళ్ళు జట్కాలు వేసుకున్నారు. తగాదాలకు పోటీలకు దిగిన కొన్ని రిక్షాలకు మాత్రం మనుషులు దొరికారు. రాముడు మిగిలిపోయాడు. ఇప్పుడు తను మోస్తున్న నిరాశమీద నిస్పృహ సవారి చేసింది.

మెల్లిగా బండి లాక్కుని వెళ్ళి యజమానికి వప్పగించాడు. అద్దె మరునాడు ఇస్తానని ప్రాధేయపడ్డాడు. యజమాని ఒప్పుకోలేదు.

"మీరు నలుగురిట్లా అంటే ఇక్కడ నా బండి నడవాలి కదా!" అన్నాడు.

రాముడికి సిగ్గువేసింది. బొడ్లో వున్న ఐదు రూపాయల చిల్లర తీసి యజమాని చేతుల్లో కుమ్మరించాడు.

"అబద్ధాల కోరు. గిరాకీ దొరకలేదన్నావు, ఈ డబ్బెక్కడిదీ?" అన్నట్లు చితికిన బతుకును తలపోసుకుంటూ తిరిగి వెళ్ళబోతున్న రాముడి ముఖంలోకి చూశాడు యజమాని.

రాముడు రోడ్డు వెంట నడుస్తున్నాడు. ఇంటికి పోబుద్ధి పుట్టలేదు. తను పనికి వచ్చేటప్పుడు తన భార్య సుబ్బులు చెప్పిన మాటలు రాముడి చెవుల్లో గింగురుమంటున్నాయి.

"ఇదుగో ముంతలో మిగిలిన ఐదు రూపాయల చిల్లర యిత్తున్నా. ఇయ్యాల కూలీలో మిగిలిన డబ్బు కలేసి గింజలెత్తుకరా. గంజి కాత్తాను..."



## వెల్‌డన్ ఈష

చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకోవడం ఎల్లప్పుడూ కుదరదనే విషయాన్ని ఈషా డియోల్ గ్రహించింది. కాబట్టి తల్లి పలుకుబడిని ఉపయోగించి సినిమాలు రాబట్టుకోవడం ఇకపై కష్టం అని తెలుసుకున్న ఈషాడియోల్ తల్లి ఇమేజ్ నుంచి బయటపడి తన కంటూ ఒక ఇమేజ్‌ను ఏర్పరుచుకునే ప్రయత్నం చేస్తోంది. ఆమె తన స్వంత ప్రతిభను ఉపయోగించి రెండు చిత్రాల్లో ఛాన్స్‌లను చేజిక్కించుకుంది. ఏది ఏమైనా ఈషాడియోల్ తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేయడం నిజంగా హర్షించదగ్గదే. వెల్‌డన్ ఈష!



రాముడు సిగ్గుతో కాలిపోయాడు. తను కూలీ ఒక్క రూపాయి అయినా సంపాదించకపోగా, సుబ్బులు గింజలకని ఇచ్చిన డబ్బులు రిక్షా బాడుగకిచ్చాడు. యదార్థాన్ని తెలుసుకోని రిక్షా యజమాని తనను అనుమానించాడు కూడా.

అతనిలో లోకం మీద కోపం పెనవేసుకు వచ్చింది. సమాజం తనను నమ్మదు. తను ఎంత కష్టపడ్డా తన భార్య, బిడ్డలను పోషించలేక పోతున్నాడు. మరిహా అతుకుల బతుకును ఇలా ఎంతకాలం మోయాలో రాముడికి అర్థం కాలేదు.

నిరాశగా పోతున్న రాముడికి పార్కు కనిపించింది. అలసటతో లోపలికి వెళ్ళాడు. తోటమాలి తోట పని చూస్తున్నాడు. రాముడు వెళ్ళి ప్రక్కన నిలుచున్నాడు. తోటమాలి తలెత్తి చూశాడు.

"ఏ ఊరన్నా?"

"ఈ ఊరే..." అన్నాడు రాముడు సూటిగా.

"మిట్ట మధ్యాహ్నం ఇట్టా వచ్చావేం?"

## కరీనా భయం

గురిందర్ చెడ్డా చిత్రం 'బ్రైడ్ ప్రేజ్యూడియస్'లో ఐశ్వర్యారాయ్ ఎలిజిబెత్ పాత్రలో నటిస్తోంది. ఐస్‌కు చెల్లెలుగా కరీనాను నటించమని అడిగితే కరీనా ససేమిరా అందట. ఈ క్యారెక్టర్ ఆమె కెరీర్ ఇంప్రూవ్ అవ్వడానికి బాగా దోహదపడగలదని ఇండస్ట్రీ అంతా చెబుతున్నా కరీనా నటించడానికి నిరాకరించిందట. కరీనా భయానికి కారణం ఐస్ నుండి కరీనాకు హెవీ కాంపిటీషన్ ఎదురవుతుందన్న భయమా లేక ఐశ్వర్యారాయ్ అంటే భయమా?

"ఏమీ లేదు. ఏమీ తోచక ఉబుసుపోక బయలెల్లాను".

"అట్టా కూచో" అన్నాడు తోటమాలి ఒక చిన్న బండ చూపించి.

రాముడు చూసీచూసి పాదులను సరిచేస్తున్న తోటమాలి భుజాన చెయ్యి వేసి,

"నీది దివ్యమైన బతుకు. కష్టం లేకుండా ఏళకింత గంజి తాగి చేతనైన పని చేత్తావు. కమ్మని వాసనలిత్తాయి యీ పూలగుత్తులు" అన్నాడు.

తోటమాలి ఉలిక్కి పడ్డట్టుగా వెనక్కి తిరిగి చూసి పక్కున నవ్వాడు.

"నువ్వు పొరపాటు పడ్డావు. నా బతుకులో నే పడ్డ కష్టాలు మరోరు పళ్ళేరు. దూరానికట్టా కనిపించినా నేనున్నది ముళ్ళపాదే. గుంటనక్కలా ఎదురు చూసి చూసి తీసుకునే ఐదొందల జీతం బొటాబొటిగా పదేను రోజులకొత్తాది. పదిమందితో కలిసి పనిచేయడానికి యీల్లేదు. ఒంటరిగా రోజంతా పనిచెయ్యాలి. ఎంత కష్టపడి పనిచేసినా నెలాకరికి కాత్తయినా మిగలదు. ఒక రోజు శలవు కోరితే బెమ్మ పెళియమౌతది. మరోచోట పని చూసుకోడానికి నాకు వయసు మళ్ళిందాయె.... ఇదే సొక్కెం... అన్నట్టు నువ్వేం పని సేత్తుండావో సెప్పలేదే?"

తన విషయం వచ్చేటప్పటికి రాముడు తొట్రు పడ్డాడు. "నేనా... నా పని రిక్షా తోలటం".



## హరికృష్ణ ప్లానింగ్

* నందమూరి హరికృష్ణ నటుడిగా అందరికన్నా బిజీగా మారాడు. అయితే తన పుత్రుడు కల్యాణ్ రాం కోసం కూడా సమయాన్ని వెచ్చిస్తున్నాడు. ఎన్టీఆర్ కెరీర్ విషయంలో పట్టించుకోని హరికృష్ణ కల్యాణ్ రాం కోసం మాత్రం అత్యంత శ్రద్ధ వహిస్తున్నాడు. కల్యాణ్ రాం కెరీర్ కంటే తన కెరీర్ ముఖ్యం కాదన్న ధోరణి హరికృష్ణలో స్పష్టంగా కనబడుతోంది.

జేబులో దాసిన చుట్ట తుంట తీసి వెలిగించాడు తోటమాలి. 'ఫరవాలేదు. అదీ ఒక మాదిరి మంచి పనే".

రాముడు లేసి నిలుచున్నాడు. అతని చెవుల్లో "ఫరవాలేదు... అదీ మంచి పనే" అన్న మాటలు గింగురుమంటున్నాయి. ముందుకు సాగిపోతూ "వస్తాను మాలీ..." అన్నాడు.

రాముడు రోడ్డు పట్టుకుని చకచకా నడిచాడు. రైలు స్టేషను దగ్గర చెట్టు నీడలో అన్నం మూట పెట్టుకుని కూచున్నాడొక బిచ్చగాడు. అంత దాకా వచ్చి టక్కున ఆగిపోయాడు. రాముడు, ఏమి తోసిందో ఏమో ఆప్యాయంగా వెళ్ళి బిచ్చగాని ప్రక్కన కూచున్నాడు.

తలవని తలంపుగా వచ్చిన మనిషిని చూసి, "ఎవరు?" అన్నాడు ఆ బిచ్చగాడు.

రాముడికి చిరాకు వేసింది. ప్రతి వాళ్ళు తన వృత్తిని గురించి ప్రశ్నించడం.... "మనిషని" అన్నాడు.

నోట్లో పెట్టుకున్న ముద్ద మింగి "మనిషివి కావని కాదు. ఏ పని సేత్తున్నావో, ఏ ఊరో తెలుసుకుందామని!" అన్నాడు బిచ్చగాడు.

"ఊరు ఈ ఊరే. పనిచేయని రోజు పొట్టనిండే పనేమి నేను సేయటం లేదు".

బిచ్చగాడు ఇంక ఆ విషయంగా ఏమీ మాట్లాడలేదు. ఈ మారు రాముడి ముఖంలోకి తీక్షణంగా చూశాడు.

"కళ్ళన్నీ అట్టా పీక్కుపోయినయి. పొద్దుటేల నుంచి తిండి తినలేదా?"

రాముడు అమాయకంగా తల ఆడించాడు.

"ఇదిగో ఈ నాలుగు ముద్దలు తిను. కాసిని నీళ్ళు తాగితే కడుపు సల్ల పడుతది!"

పంపునీళ్ళు తాగి సేతులు కడుక్కున్నాక తన గుడ్డల మూట వున్న చెట్టు దగ్గరికి దారితీశాడు బిచ్చగాడు. అతనిని అనుసరించి నడుస్తున్న రాముడు, బిచ్చగాడిని ఆపి,

"అయితే నీకు బతుకులో కట్టమేముంది?" అన్నాడు.

"నా బతుకులో కట్టం కాకపోతే సుకముందనుకున్నావా?"

రాముడేమీ మాట్లాడలేదు.

"పిచ్చి నాయనా" అన్నాడు. రాముడి అమాయకత్వానికి ఆశ్చర్యపోతూ "నీళ్ళలో మునిగిన నాకు తెలుసు దీంటో సలేమిటో. ఈ రోజుల్లో కుక్కలకు దొరికినంత కూడు నాకు దొరకటం లేదు. సంసారులు ఒక పూట తిని ఓ పూట పత్తుంటుంటే నా బోటోళ్ళ కోరు పెడతారబ్బా. పదిమంది బలవంతాన పెట్టినా పిడికెడు మెతుకులు కావు".

బిచ్చగాడు పోయి బంగారంలా చూసుకుంటున్న తన గుడ్డల మూట మీద కూచున్నాడు. చుట్ట పీక నుంచి చివరిసారిగా పొగ లాగుతూ.

బిచ్చగాడితో చెప్పి రాముడు బయలు దేరాడు. కడుపు చల్లపడ్డాక గుడిసె గుర్తొచ్చింది. సుబ్బులు పడుతున్న బాధ కనుపించింది. పిల్లల అరుపులు వినిపించాయి. క్షణం కూడా ఆలసించకుండా చరచరా నడిచి వెళ్ళాడు.

ఇంటి గడప తొక్కాడు. చీకటి నిండిపోయి. గుడిసె లోపలంతా బావురుమంటున్నది. రాముడు లోపలకు వెళ్ళలేకపోయాడు.

అరచేతిలో తల ఆనించి ఆలోచిస్తున్న సుబ్బులు తొట్రుపడి లేచింది.

అడుగుల్లో అడుగులు వేసుకుంటూ రాముడు లోపలకు వెళ్ళాడు.

క్షణం నిశ్శబ్దంగా నిలుచున్నాడు. పిల్లలు నిద్రలో మునిగిపోయారు. వాళ్ళ శ్వాసలో కూడా ఆకలి అరుపులు వినిపిస్తున్నాయి. రాముడు అదిరిపడ్డాడు.

"ఇంత పొద్దుపోయి వచ్చావేం?" అనడిగింది సుబ్బులు.


రాముడు దృష్టి మరల్చి, "ఇప్పటికైనా బయటుండి చేసేది లేక ఇంటికొచ్చా" అన్నాడు.

రాముడి మాటల్లోని అర్థాన్ని, బాధను సుబ్బులు సులభంగా అర్థం చేసుకోగలిగింది. రాముడి మనస్సును గ్రహించి సమయానుకూలంగా ప్రవర్తించడం సుబ్బులు నేర్చుకుంది. అందుచేత విషయం మార్చాలని,

"గింజలు తేలేదా?" అన్నది.

"తేలేదు. నువ్విచ్చిన డబ్బులు రిస్సాబాడుగకే సరిపోయింది" రాముడు జరిగిన కథంతా చెప్పాడు.

సుబ్బులు పరిస్థితిని తెలివిగా అర్థం చేసుకుంది. కానీ తనేమి చేయగలదు? పిల్లలంతా ఆకలి ధాటికి ఆగలేక అలసి నిద్రపోయారు. ఇంట్లో పిడికెడు గింజలు లేవు.





## మిడిల్ క్లాస్ భర్త

*రవీనాటాండన్ మిడిల్‌క్లాస్ వ్యక్తిని భర్తగా చేసుకోవాలని ఆరాటపడుతోంది. ఇద్దరు కుమార్తెలను పెంచుకుంటూన్నా, రవీనాలో పెళ్ళి చేసుకొని పిల్లల్ని కనాలనే కోరిక ఉందట. క్రికెటర్స్, హీరోలు, బిజినెస్‌మెన్‌లందరినీ కాదనుకొని మిడిల్‌క్లాస్ వ్యక్తిని పెళ్ళి చేసుకోవడానికి గల కారణం అసలే లేటు వయస్సు పెళ్ళి కదా అందుకని, భర్త ఎల్లప్పుడూ తనతో గడపాలనే ఆశతోనే ఇలా చేస్తోంది. పూర్ రవీనా! పెళ్ళికి ఇకనైనా తొందరపడకపోతే వరుడు దొరకడం కష్టమవుతుంది.*

రాముడితో. తనూ ఆ రాత్రి చీకటిలో నిద్రపోయింది.

❊ ❊ ❊

మర్నాడు తెల్లారిగట్టనే "నే వెళ్ళి కాసిని గింజలన్నా అప్పుగా తెత్తా"నంది సుబ్బులు. ఎక్కడ తెస్తావని అడగలేదు రాముడు. అతనికి పట్టుకున్న బాధల్లా నిండు గర్భిణిని ఊళ్ళోకి పంపటమా? లేదా? అన్నదే. కానీ చేసేది లేక తల ఊపి ఊరుకున్నాడు.

అరికాళ్ళు మాడే వరకు తిరిగి సుబ్బులు రోడ్డు మూలలో చింతచెట్టు కింద కన్నీళ్ళు కార్చుతూ నిలుచుంది. వీధిన ఒక్కరూ నడవడంలేదు. కాన్పు... ఆకలిలో కూడా కాన్పులు... సుబ్బులు ఏడ్చింది. తనలో తను నవ్వుకుంది. కాసిని గింజలు అడుక్కోడానికి వచ్చి చెట్టు కింద బాధపడుతున్న తనను తలవని తలంపుగా ఒక తల్లి చూసి చెట్టు చుట్టూ తెరకట్టి కాన్పు చేసింది.

సుబ్బులుకు ఏమీ తోచలేదు. ఒక ప్రక్క క్షణం క్రింద పుట్టిన చంటిబిడ్డ. మరోప్రక్క ఆకలికి క్రుంగిపోతున్న సంసారం. ఏమి చేయాలి? పిల్లను తీసుకుని ఇంటికి వెళ్ళాలనుకుంది మొదట. కానీ పోయి చేసేదేముంది? డొక్కలు పీక్కుపోయి అలమటిస్తున్న పేద కుటుంబానికి మరో కొత్త తల.

ఆమెకు సిగ్గు ముంచుకువచ్చింది. ఎట్లాగైనా గింజలు లేనిది ఇంటికి పోదల్చుకోలేదు. చంటిపిల్లను చీరె చెరుగులో భద్రపర్చుకుని నడవసాగింది.

ఆమె అలసి ఆగిపోవాలనుకున్నప్పుడు ఆ రోడ్డు మీద మట్టితో కలిసి కాసిని బియ్యపు గింజలు కనిపించాయి. చప్పున వెళ్ళి చేతిలోకి తీసుకుని చూసింది. నిజంగా బియ్యమే. ఎందుకో ఆమె గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. తలెత్తి చూసింది. సన్నటి బియ్యపు ధార త్రోవవెంట కనుపించింది. మట్టిలో కలిసిన బియ్యాన్ని ఎత్తి వొళ్లో పోసుకుంటూ పోయింది. అట్లా ఏరుకుంటూ ముందుకు పోయి తలెత్తి చూసేటప్పటికి బండి వెనక వెడుతున్న ఒక లావు మనిషి సైకిలు దిగి నిల్చున్నాడు బండిలోని బియ్యపు బస్తాకు పడిన చిల్లివంకా, సుబ్బులు వంకా చూస్తూ. సుబ్బులు భయంతో వెనకడుగు వేసింది. అతను కళ్ళురిమి చూసి,

"సిగ్గులేనిదానా... ఎన్నాళ్ళు తింటావే దొంగ తిండి.... నీ దిష్టి గొట్టే నిక్షేపం లాంటి బస్తాకు చిల్లి పడింది" చేతిలోని కర్రతో సుబ్బులు చేతిమీద కొట్టాడు. పసికందును భద్రం చేసుకునే సందడిలో సుబ్బులు వడిలోని బియ్యాన్ని బండి దిగి వచ్చిన కూలీ గుంజుకున్నాడు. సుబ్బులు బిత్తరపోయింది. బలహీనతతో కూడిన బాధతో క్రుంగిపోయింది. నిరాశలో మునిగి గుడిసెవంక దారితీసింది.

సుబ్బులు గుడిసె చేరేటప్పటికి ఆకలితో అలమటిస్తున్న పిల్లలంతా చుట్టూ గుమికూడారు. అమ్మ వడిలో నుంచి తినడానికేదైనా తీసియిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న పిల్లలు, సుబ్బులు వడిలోంచి పసికూనను తీయడం చూసి ఆశ్చర్యపోయారు.

రాముడు సవ్వడి విని నిద్ర లేసి కళ్ళు నులుముకుంటూ వచ్చాడు. సుబ్బులు చేతిలో పిల్లను చూసి స్తంభించిపోయాడు.

"ఇదేంటి?"

"కొత్త తల" సుబ్బులు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. రాముడికి ఏడవాలో, నవ్వాలో తెలియలేదు.

రాముడికి నోరు పెగల్లేదు.

"రేపు కూడా పనిలోకి పోయే యోగం లేదు మామా" సుబ్బులు సిగ్గుతో తలవంచుకుంది.

రాముడు గొణుక్కున్నాడు "దరిద్రానికి పిల్లలెక్కువ?"

ఆకలి ధాటికి కాలిపోతున్న పిల్లలు, పాలకోసం గుక్క తిప్పకుండా ఏడుస్తున్న పసికూనను చూసి కొయ్యబారిపోయారు రాముడు, సుబ్బులు.

రాముడు పిచ్చివాడిలా గొణుక్కున్నాడు, "ఈ కరువులో ఇంకో కొత్త తల!" ❊

